క్లుప్తంగా

ఎమ్మెల్యే సండ్రకు శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కూసుమంచి: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా మరోమారు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను సీఎం కేసీఆర్ ఎంపిక చేయడం పట్ల ఆదివారం ఎమ్మెల్యే స్వగ్రామం అయిన రాజుపేటకు చెందిన పలువురు సండ్రను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్ నాయక్, బోడ మంగీలాల్, కల్లూరిగూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మోదుగు వీరభద్రం, ఉప సర్పంచ్ ఉప్పల వీరభద్రం, ఇరుగు ప్రసాద్, షరీఫ్, జానీమియా తదితరులు ఉన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

నేలకొండపల్లి: నేలకొండపల్లి మండలంలోని చెన్నారంకు చెందిన గంజికుంట్ల అనూష నీట్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించగా.. ఆదివారం యూనిటీ ఆఫ్ మాల ఆధ్వర్యాన ఘనంగా సన్మానించారు. అదే విధంగా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి



అరెస్టు అయిన నేతలతో పోలీసులు

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఖమ్మం పర్యటన సందర్భంగా ఆదివారం ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నేతలను టూటౌన్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కమిటీతో పాటు ఆయా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికుల బెనిఫిట్స్ పెంచాలని, కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమాలు చేస్తున్న నాయకులను అరెస్ట్ చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా వెంకటేశ్వర్లు, ఆయా సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, తుడుం ప్రవీణ్, జి.మస్తాన్ పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టయిన వారిలో ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మోహన్‌రావు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జి.రామయ్య, పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సభ్యులు యం.రామకృష్ణ, జె.ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

జానపద కళాకారుడికి అవార్డు



అవార్డు అందుకుంటున్న కోటేశ్వరరావు

ఖమ్మంగాంధీచౌక్: బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన జానపద కళాకారుడు చాపలమడుగు కోటేశ్వరరావుకు ఉత్తమ కళారత్న అవార్డు దక్కింది. హన్మకొండ జిల్లా కేంద్రంలో మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఆధ్వర్యాన సంగీత, సాహిత్య, స్వచ్ఛంద సేవా సంస్థ ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోతె చిరంజీవి, బలగం సినిమా బాబు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గాంఢీవ అర్జున
వినోద	జైలర్
సాయిరాం	బెదురులంక 2012, జైలర్
ఆదిత్య	కింగ్ ఆఫ్ కొత్త
శ్రీనివాస	భోళా శంకర్
సుందర్	దక్ష, రెంట్(నాట్ ఫర్ సేల్)

\- ఖమ్మంగాంధీచౌక్



వేతన వేతలు..!

పాఠశాలల తాత్కాలిక స్వీపర్లకు అందని వేతనాలు

- పది నెలలుగా ఎదురు చూపులు
- ప్రత్యేకాధికారుల పాలనలో స్వీపర్ల పరిస్థితి అధ్వానం
- ఇబ్బంది పడుతున్న కార్మికులు
- పట్టించుకోని పాలకులు

ప్రత్యేకాధికారుల పాలనలో పాఠశాలల్లో పనిచేసే తాత్కాలిక స్వీపర్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది. కాలానుగుణంగా పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య తీర్చడం వంటి తదితర పనులు నిర్వర్తిస్తున్నా..సకాలంలో వేతనాలు అందక నానా ఇబ్బందులు పడుతున్నారు. వీరికి అందే అరకొర వేతనాలు కూడా నెలల తరబడి ఆగడంతో కుటుంబ పోషణ భారంగా మారి అప్పులు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. వారి బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక నరకయాతన అనుభవిస్తున్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండా, ఏదులాపురం, వెంకటగిరి, గుర్రాలపాడు, గుదిమళ్ల గ్రామ పంచాయతీలు ఖమ్మం నగరంలో కార్పొరేషన్‌లో విలీనమైన సంగతి తెలిసిందే. కాగా, వివిధ వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఒత్తిళ్లతో తిరిగి ప్రభుత్వం ఈ ఐదు పంచాయతీలను కార్పొరేషన్ నుంచి విడదీసి పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. ఈనేపథ్యాన పంచాయతీలకు పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా సర్పంచ్‌లను నియమించకుండా పాలన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించకుండా.. మళ్లీ ఎన్నికలు జరిగేంత వరకూ ప్రత్యేకాధికారులను నియమించింది.కానీ ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో అభివృద్ధి పనులతో పాటు మరి ఏ ఇతర పనులు కూడా సక్రమంగా జరగడంలేదని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

పని బారెడు.. వేతనం మూరెడు..

స్వీపర్లు ఉదయం పాఠశాల ఆవరణ, గదులు శుభ్రపరచడంతో పాటు విద్యార్థులకు మంచినీళ్లు అందించడం, సాయంత్రం వరకు పాఠశాలల్లో అందుబాటులో ఉండి ఉపాధ్యాయులు చెప్పే పలు రకాల పనులు చేయడం వంటివి చేస్తున్నారు. ఇంత చేసినా వీరికి నెలకు రూ.2,500 మాత్రమే వేతనంగా అందిస్తున్నారు.ఈ జీతంతో కనీసం నిత్యావసరాల కొనుగోలు చేసి కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి కూడా ఉండడంలేదు. పని బారెడు, వేతనం మూరెడు అన్న చందాన వీరి వేతనం ఉన్నా.. సకాలంలో అందిచక నెలల తరబడి ఆగిపోవడంతో వారి బాధలు వర్ణణాతీతంగా మారాయి.

పది నెలలుగా అందని వేతనాలు..

ప్రధానంగా మండలంలోని ఆ ఐదు పంచాయతీల పరిధిలో ఉన్న పది ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే స్వీపర్లకు గత పది నెలలుగా వేతనాలు అందడం లేదు. నిబంధనల ప్రకారం.. పాఠశాలల్లోని స్వీపర్లకు పంచాయతీ నిధుల నుండే నెలకు రూ.2,500 వేతనం ఇవ్వాల్సి ఉంది. ఇలా సర్పంచ్‌లు ఉన్న అన్నీ పంచాయతీల నుంచి ఆయా పాఠశాలల స్వీపర్లకు కాస్త ఆలస్యంగానైనా వేతనాలు ఇస్తున్నారు. కేవలం ప్రత్యేకాధికారుల పాలనలో ఉన్న పాఠశాలల స్వీపర్లకే వేతనాలు అందడం లేదని స్వీపర్లు వాపోతున్నారు. అసలే అరకొర వేతనాలు, అవి కూడా ఏ నెలకానెల ఇవ్వకపోవడంతో తాము ఎలా బతకాలని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రతీ నెల సక్రమంగా వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని స్వీపర్లు కోరుతున్నారు.

మూడు నెలల చెక్కులు సిద్ధం..

పాఠశాలల్లో పని చేసే తాత్కాలిక స్వీపర్లకు సకాలంలో వేతనాలు సకాలంలో అందక ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవమే. వీరికి ప్రతి నెలా పంచాయతీల నిధుల నుంచే వేతనాలు అందించాల్సి ఉంటుంది. కానీ వీరికి అందించే అరకొర వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వలేదు. వేతనాలు మూడు నెలలకు సంబంధించిన చెక్కులు మాత్రం మా వద్ద సిద్ధంగా ఉన్నాయి. త్వరలో వారివారి అకౌంట్లలో జీతాలకు సంబంధించిన నగదు జమ చేస్తాం.

\- రామక్రిష్ణ, పెదతండా కార్యదర్శి

ఓటరు నమోదు పరిశీలన..



నేలకొండపల్లి: అజయ్‌తండాలో జాబితా పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్వేత

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆదివారం తహసీల్దార్ ఎస్.శ్వేత పరిశీలించారు. అజయ్‌తండాలో కేంద్రాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం సెప్టెంబర్ 19 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలో గృహలక్ష్మి దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాధవి, జూనియర్ అసిస్టెంట్ సుందర్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, బూత్ లెవల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలాయపాలెం: ముజాహిదిపురంలో పరిశీలిస్తున్న తహసీల్దార్ రాంప్రసాద్

తిరుమలాయపాలెం మండలంలో..

తిరుమలాయపాలెం: మండలంలోని పోలింగ్ బూత్‌లలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రాంప్రసాద్ ఆదివారం పరిశీలించారు. మండలంలోని ముజాహిదిపురం, గోల్‌తండా, చంద్రుతండా, కాకరవాయి గ్రామాలలో పోలింగ్ బూత్‌లను పరిశీలించాక మాట్లాడారు. ఓటు హక్కు కలిగిన ప్రతీ ఓటరును నమోదు చేసే విధంగా చూడాలని, ఓటరు లిస్టులో మరణించిన వారిని గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టాలని పేర్కొన్నారు. ఓటరు లిస్టులో ఏమైనా సవరణలు ఉంటే బూత్ లెవల్ అధికారి దృష్టికి తేవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, సవరణలకు సంబంధించిన వివరాలతో కూడిన పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రారంభించారు.

వైభవంగా తిరు కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నేలకొండపల్లి: మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన తిరు కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత రెండు రోజుల నుంచి దేవాలయంలో యాగం, అష్టోతర శతకలశ అభిషేక మహోత్సవాన్ని వేద పండితులు మంత్రోచ్ఛరణ నడుమ వైభోపేతంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. దేవాలయ ఈఓ పి.నారాయణచార్యులు, ప్రధాన అర్చకులు తుపురాణి మధుసూదనాచార్యులు, గ్రామ పెద్దలు గోపాలరావు, నాగేశ్వరరావు, మల్లయ్య, నరసింహారావు,సుబ్బయ్య పాల్గొన్నారు.

బొడ్రాయికి పూజలు



అభిషేక పూజలు చేస్తున్న గ్రామస్తులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లిలో గ్రామస్తులంతా శ్రావణమాసం ఆదివారం సందర్భంగా సామూహికంగా గ్రామ దేవతల వద్ద పూజలు చేసి మొక్కులు చెల్లించారు. గ్రామం సెంటర్‌లోని బొడ్రాయి వద్ద అభిషేకం పూజలు చేశారు. ముత్యాలమ్మ, మైసమ్మలకు బోనాలు సమర్పించి మా గ్రామాన్ని చల్లంగా చూడమ్మా అని వేడుకున్నారు.

ఘనంగా అంబేడ్కర్‌వాదుల సమ్మేళనం

ఖమ్మం మామిళ్లగూడెం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం జెడ్పీమీటింగ్ హాల్‌లో అంబేడ్కర్‌వాదుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేడ్కర్ ప్రజా°సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లింగాల మాట్లాడాక.. ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కిషోర్‌బాబు, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, వీరభద్రం, సురేష్, శ్రీనివాసరెడ్డి, కత్తి నెహ్రూ, ప్రసాద్, ఖాసిం, షేక్ షకీనా, గంగాధర్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న అంబేడ్కర్‌వాదులు

బోనమెత్తిన జనం!

శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం మండలాల్లోని పలు ప్రాంతాల్లో బోనాల జాతరను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ, మైసమ్మ అమ్మవార్లకు పిండి వంటలతో బోనాలు సమర్పించి కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆట, పాటలతో సందడి చేశారు. పలు ప్రాంతాల్లో దేవాలయ కమిటీ ఆధ్వర్యాన తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



కూసుమంచి: గురువాయిగూడెంలో బోనాలతో వెళ్తున్న మహిళలు



ఖమ్మంమామిళ్లగూడెం: గంగపుత్ర సంఘం ఆధ్వర్యాన..



ఖమ్మంఅర్బన్: టేకులపల్లిలో..



ఖమ్మంగాంధీచౌక్: ముస్తఫానగర్ రోడ్డులోని ముత్యాలమ్మ దేవాలయంలో..



నేలకొండపల్లి: అమ్మగూడెంలో..

‘గృహలక్ష్మి’కి రూ.5లక్షలు చెల్లించాలి



మాట్లాడుతున్న కమ్మకోమటి నాగేశ్వరరావు

తిరుమలాయపాలెం: రాష్ట్రంలో అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా రూ.5లక్షలు చెల్లించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పిండిప్రోలులో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు పర్యాయాలు గడిచినప్పటికి కొత్త రేషన్‌కార్డులు, పేదలకు ఇండ్లు, స్థలాలు లేవని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, హైదరాబాద్‌లో ఓ గిరిజన మహిళను చిత్రహింసలకు గురిచేసిన పోలీసులను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, సెకండ్ ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి సీ.వై పుల్లయ్య, పుసులూరి పుల్లయ్య, ఎడ్లపల్లి నవీన్, సోమనపల్లి వెంకటేశ్వర్లు, శంకర్, ఆరెంపుల వెంకన్న, వెంకటస్వామి, నామా అప్పారావు, ఉప్పలయ్య, గోకినపల్లి సరోజిని, జయమ్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో పోటీకి జనసేన సిద్ధం



శంకర్‌ను సన్మానిస్తున్న పాలేరు నాయకులు

నేలకొండపల్లి: రానున్న ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంనుంచిజనసేన పార్టీ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందని ఆ పార్టీ నాయకుడు మామిడి ఉదయ్ పేర్కొన్నారు. ఆదివారం ఈమేరకు పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ శంకర్‌ను హైదారాబాద్‌లో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలేరులో పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామ స్థాయి నుంచి కమిటీలు ఏర్పాటు చేయనున్నామని, పాలేరు నియోజకవర్గానికి పార్టీ కో-ఆర్డినేటర్‌ను వెంటనే నియమించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భూక్యా రాజేందర్, బద్రి, గంగాధర్, సుదర్శన్, గంజి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా సభకు తరలిన బీజేపీ శ్రేణులు



బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎం.వీరభద్రప్రసాద్ ఆధ్వర్యాన తరలివస్తున్న కార్యకర్తలు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంలోని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రైతు గోస – బీజేపీ భరోసా బహిరంగసభకు ఆదివారం బీజేపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఖమ్మంలోని వివిధ డివిజన్ల నుంచి కార్యకర్తలు, ఉమ్మడి జిల్లాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలిరావడంతో సభ ప్రారంభమయ్యే సరికి బైపాస్‌రోడ్ నుంచి ఎస్ఆర్అండ్‌బీ జీఎన్ఆర్ గ్రౌండ్ వరకు రోడ్డంతా జనాలతో కిక్కిరిసిపోయింది. రెండు, మూడు గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

బకాయిలు.. బరువాయె!

పేరుకుపోయిన ప్రభుత్వాస్పత్రి విద్యుత్ బకాయిలు

- ఐదేళ్లలో రూ.13 లక్షల బకాయిలు
- నిధులు లేక చెల్లింపులో జాప్యం
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖాధికారులు



నేలకొండపల్లి ప్రభుత్వాస్పత్రి

నేలకొండపల్లి: సామాన్య కుటుంబాలు ఓ రెండు నెలలు పాటు విద్యుత్ బిల్లు చెల్లించకపోతే సంబంధిత అధికారులు ఎలాంటి హెచ్చరికలు జారీ చేయకుండానే కనెక్షన్ తొలిగిస్తారు. అలాంటిది ప్రభుత్వ భవనాలకు సంబంధించిన బిల్లులు మాత్రం ఏళ్ల తరబడి బకాయి ఉన్నప్పటికీ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు కొంత వెసులుబాటు కల్పించినా.. చెల్లింపుల్లో జాప్యం చేస్తున్నారు. ఆస్పత్రికి ప్రత్యేకంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవటం, ఇతర అవసరాల కోసం వచ్చే నిధులు సైతం అంతంత మాత్రమే ఉండడంతో బిల్లులు చెల్లించకలేకపోతున్నామని వైద్యాధికారులు చెబుతున్నారు.

రూ.13 లక్షల బకాయిలు ..

నిత్యం రద్దీగా ఉండే సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గత ఐదేళ్లలో విద్యుత్ బకాయి బాగా పేరుకుపోయాయి. దాదాపు రూ.13 లక్షల బకాయిలు చెల్లించాల్సి ఉంది. శస్త్ర చికిత్సలు, ల్యాబ్, టీకాలకు సంబంధించి నిత్యం విద్యుత్ సరఫరా అవసరం ఉండడంతో నెలకు కనీసం రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు బిల్లులు వస్తున్నాయి. కాని నెల వారీ బిల్లులు చెల్లించకపోవటంతో బకాయిలు రూ.లక్షల్లో పేరుకుపోతున్నాయి. ఫలితంగా బిల్లుల వసూళ్లలో విద్యుత్ శాఖ అధికారులు తమ లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఆస్పత్రి అభివృద్ధికి వచ్చే నిధుల్లో కొంత బకాయి చెల్లించినా బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఉన్నతాధికారులకు తెలియజేశాం..



ఆస్పత్రిలో చాలా బకాయి పడ్డ మాట నిజమే. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేశాం. విద్యుత్ శాఖ అధికారులు మమ్మల్ని చెల్లించాలని పలుమార్లు సమాచారం ఇస్తున్నారు. త్వరలోనే సమస పరిష్కారం అవుతుందని చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాం.

\- కె.రాజేష్, వైద్యాధికారి, సీహెచ్‌సీ

అత్యవసర సర్వీస్ కావడంతో..



ప్రభుత్వ ఆస్పత్రిలో బకాయి దాదాపు రూ.13 లక్షల వరకు ఉంది. చాలా ఏళ్ల నుంచి కట్టటం లేదు. ఎమర్జెన్సీ సర్వీస్ కావడంతో కనెక్షన్ తొలిగించటం లేదు. విషయాన్ని విద్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

\- కె.రామారావు, టీఎస్ఎన్‌పీడీసీఎల్, ఏఈ

అటెన్షన్ ప్లీజ్

జంక్షన్‌లో టెన్షన్..!



ఖమ్మం-ఇల్లెందు ప్రధాన రహదారి మార్గంలో రఘునాథపాలెం మండలం పువ్వాడనగర్ జంక్షన్ వద్ద పెద్దపెద్ద గుంతలు పడి ఇదిగో ఇలా ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ రోడ్డు మార్గంలో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా.. ఇప్పటికే జంక్షన్‌లో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ మార్గంలో వచ్చే వాహనాలతో పాటు గుంతలను కూడా తప్పించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుంతలు పూడ్చి ప్రమాదాలు నివారించాలని వాహనదారులు, పువ్వాడనగర్ వాసులు కోరుతున్నారు.

\- రఘునాథపాలెం

ప్రశ్నించాల్సిన అధికారి : విశ్వనాథం, ఆర్అండ్‌బీ ఏఈ, ఖమ్మంఅర్బన్
సెల్ నంబర్ : 94408 19004

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎన్. శేషయ్య - 99121 99148
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957